పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)

Mission for Elimination of Poverty in Municipal Areas

Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి,

శ్రీ చిన్న తాతయ్య ,

మిషన్ డైరెక్టర్, మెప్మా

**సర్క్యులర్ నెం .450 / D2/NUHM/2014 తేది : /05/2017**

**విషయము:** ఆరోగ్యము & పౌష్టికాహారం – ప్రపంచ పర్యావరణ దినోత్సవం- 05.జూన్.2017 – నిర్వహించుట కొరకు – మార్గదర్శకాలు జారీచేయుట - గురించి

**సందర్భము:** 1. సర్క్యులర్ నెం.450 / D2/NUHM/2014-15 తేది: 15.03.2017 మిషన్ డైరెక్టర్ మెప్మా వారి నుండి పథకసంచాలకులకు, జి.వి.యం.సి. మరియు వి.యం.సి. పధక అధికారులకు...

***-------***

పర్యావరణం-పరిశుభ్రత-ఆరోగ్యం-పేదరికం ఈ నాలుగు అంశాలకు ఒకదానికొకటి అవినాభావ సంబంధం ఉన్నది. ఒకవ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే దానికి తినే ఆహారం, త్రాగే నీరు, పీల్చే గాలి మరియు నివసించే వాతావరణం పరిశుభ్రమైనవై, శ్రేష్ఠమైనవై ఉండాలి. వీటిలో ఏ ఒక్కటి సరిగా లేకపోయినా వారు అనారోగ్యాలకు గురవుతారు. ఆరోగ్యం సరిగా లేకపోతే వృత్తి, వ్యాపారాలకు వెళ్ళలేక ఆదాయ మార్గాలు తగ్గిపోయి ఆ కుటుంబం అప్పుల పాలైపోతుంది. అప్పులపాలై నప్పుడు సరైన పౌష్టికాహారం తినక కనీస జీవన ప్రమాణాలు పాటించక తిరిగి అనారోగ్యాల పాలు అవుతారు. ఇది ఒక విషవలయంలా మారి ఆయా కుటుంబాలను పేదరికపు రక్కసి నుండి బయటకు రాకుండా చేస్తున్నవి. ఈ విషవలయాన్ని ఛేదించాలి అంటే వాటి మూలాలపైన పనిచేయాల్సిన ఆవశ్యకత ఉన్నది. వాటి మూలాలపైన పనిచేయడం చాలా సులభం దానికి పెద్ద పెద్ద సాంకేతికత అవసరం లేదు. ప్రతీ వ్యక్తీ వారి వారి స్థాయిలో నీరు, గాలి, వాతావరణం, ఆహారాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటూ వాటిని కాపాడుకుంటూ వస్తే ఈ ప్రపంచంలో 70% రోగాలు వాటంతట అవే పోతాయి. రోగాలు లేకుంటే పేదరికాన్ని మనం 50% మేర తగ్గించిన వారమౌతాము.

2017-18 ఆరోగ్య వార్షిక క్యాలెండర్ ప్రకారం ప్రతీ నెలా ఒక ఆరోగ్య కార్యక్రమముపై సంఘసభ్యులకు అవగాహన కల్పించుటకు మెప్మా సంస్థ ప్రణాళిక సిద్ధం చేసి దానిని సందర్భము-1 ద్వారా పథక సంచాలకులకులందరికీ పంపుతూ తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించడమయినది. దానిననుసరించి ఇంతవరకు వివిద కార్యక్రమాలను చేపట్టడం జరిగినది. దీనిలో భాగంగా మెప్మా సంస్థ ఈ సంవత్సరం జూన్ 5వ తేదీన జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని "మెప్మా ఆరోగ్య వనోత్సవం"గా పేర్కొంటూ ప్రతీ స్వయం సహాయక సంఘ సభ్యులు వారి వారి ఇంటిలో, పెరటి తోటలో, ఇంటి మెట్లపైన, ఇంటి పైన ఎక్కడ ఖాళీగా ఉంటే అక్కడ నేలమీద కాని కుండీలలోకానీ మరే విధంగా నైనా

కనీసం 10 కూరగాయ మొక్కలు లేదా ఆకుకూర మొక్కలు లేదా పూల మొక్కలు లేదా మరే ఇతర హెర్బల్ మొక్కలనైనా పెంచుకునేలా యుద్ధప్రాతిపదికన ఒక ఉద్యమ స్ఫూర్తితో వారిని ప్రేరేపించి ప్రతీ పట్టణాన్ని పర్యావరణ హితముగా మార్చాలి.

ఈ సంవత్సర ప్రపంచ పర్యావరణ దినోత్సవం-జూన్ 5వ తేదీ యొక్క థీమ్ ఏమిటంటే **"ప్రకృతితో ప్రజలను కలపండి"** – *"మీ పెరటి తోట నుండి పార్కు వరకు ప్రకృతి మీరు అనుకున్న దానికంటే చాలా దగ్గరగా ఉన్నది, దానిని పొందాలన్నా మరియు ఆనందించాలన్నా ఇదే అత్యుత్తమ సమయం"*

పైన తెల్పిన థీమ్ ఆధారంగా మన మెప్మా సంస్థ నుండి మన స్వయం సహాయక సంఘ సభ్యులను వారు పెరటి తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ వారిని ప్రకృతితో కలుపుదాం. ఈ సంవత్సరం మన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రతీ ఎస్.హెచ్.జి. నుండి కనీసం ఇద్దరు సభ్యులు వారి వారి ఇళ్ళలో పెరటి తోటలను సేంద్రీయ ఎరువులను ఉపయోగిస్తూ పెంచుకునేలా చేస్తామని పేర్కొనడమైనది. దానికి ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఒక ఆరంభ వేదికగా చేసుకుని ఆరోజున ప్రతీ ఒక్కరూ కనీసం 10 మొక్కలనైనా వారి ఇళ్ళలో నాటే విదంగా ప్రణాళిక వేయవలెను.

కావున అన్ని జిల్లాల/ జి.వి.ఎం.సి. ప్రాజెక్ట్ డైరెక్టర్లు మరియు వి.ఎం.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ మీ పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలలోని సభ్యులు జూన్ 5వ తేదీ నాడు మొక్కలు నాటేలా చేయాలి అంటే కనీసం 10 రోజుల ముందునుండి చక్కటి ప్రణాళికతో అవగాహన కల్పిస్తూ కార్యక్రమ విజయవంతానికి కృషిచేయాలి అని ఆదేశించడమైనది. ఈ అవగాహనా కార్యక్రమాలకు సంబంధిత శాఖల నిపుణులను ఆహ్వానించి వారిచే సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమ నిర్వహణకు అగు ఖర్చులను మహిళా ఆరోగ్య సమితులలో ఉన్న అన్-టైడ్ ఫండ్ నుండి వినియోగించుకోగలరు. కార్యక్రమ అనంతరం సంబంధిత నివేదికలను (ఫోటోలు. పేపర్ క్లిప్పింగ్స్ తో సహా) మిషన్ డైరెక్టర్ మెప్మా కు పంపగలరు.

మిషన్ డైరెక్టర్

మెప్మా

23/5/2017

వరకు:-

పథక సంచాలకులందరికీ, జి.వి.ఎం.సి. మరియు వి.ఎం.సి. పదాదికారులకు.

నకలు:

ప్రిన్సిపాల్ సెక్రెటరీ గారికి,

సి.డి.యం.యు గారికి,

స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ వారికి,